క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్వామీజీ

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని పాత బస్తీలో గల శ్రీ శంకర ఆశ్రమంలో యజ్ఞ మహోత్సవానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని శంకరానంద గిరి స్వామీజీ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యజ్ఞ మహోత్సవంలో భాగంగా ఈ నెల 7న మండపారాదన, గణపతి పూజతో రుద్ర మహాయజ్ఞాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 8, 9న దత్త పారాయణం, విష్ణు సహస్ర పారాయణ, లలితా సహస్ర పారాయణం నిర్వహిస్తామని తెలిపారు. 11న చండీ హోమం, 12న గుప్త చండీ హోమం, 13న పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ భక్తులు పెరిక ఉమామహేశ్వర్, పడిదల నవీన్‌కుమార్, మర్రి శంకర్‌కుమార్, బొజ్జ మహేష్, కిరణ్, తిరుమలయ్య, చింత జయశంకర్ ప్రసాద్, నగేష్, దుర్గా, శివ, వినయ్, జగన్, జనార్దన్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



ట్రోఫీ అందజేస్తున్న దుబ్బాక నర్సింహారెడ్డి

నల్లగొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్, పనస శంకర్‌గౌడ్, జహంగీర్, పాశం నరేష్‌రెడ్డి, జాన్‌రెడ్డి, వెంకటరెడ్డి, చర్లపల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



బుచ్చిరెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

చండూరు : బాల సాహిత్యం ద్వారా కథలు రాస్తున్న చండూరు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పత్తిపాక మోహన్, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య చేతులమీదుగా బుచ్చిరెడ్డిని సన్మానించి జ్ఞాపిక అందించారు.

9న 'చలో హైదరాబాద్'



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

చిట్యాల : పేదల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు కోరారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఆదివారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో మహాధర్నా ప్రచార కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, పరమేష్, రామానుజమ్మ, లక్ష్మయ్య, రాములు, నర్సింహ, మల్లయ్య పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడికి తీవ్ర గాయాలు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఓ కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాలు.. గ్రామానికి చెందిన అంతటి శివలింగం రోజువారీగానే ఆదివారం గ్రామ శివారులో కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కి అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో అతడి కాళ్లు, నడుము, ఛాతీకి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికుడికి మెరుగైన వైద్య చికిత్సతోపాటు పరిహారం అందజేయాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడిగె సైదులుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధి కూలీలకు చేతినిండా పని !

- కేతేపల్లి మండలంలో రూ.11.78 కోట్లతో ఉపాధి హామీ బడ్జెట్ ప్రతిపాదన
- 2.75 లక్షల పని దినాలు, 150 పనుల గుర్తింపు

కేతేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి ఉన్న ఊరిలోనే పని కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది. ఈ మేరకు అధికారులు గ్రామ సభలు నిర్వహించి ఉపాధిహామీ పథకానికి సంబంధించి 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనులను గుర్తించి, బడ్జెట్‌ను రూపొందించారు. మండలంలోని 16 గ్రామాల్లో ప్రజల సమక్షంలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజాభిప్రాయం మేరకు కూలీలకు ఏడాది పొడవునా పనులు కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేశారు.

రూ.11.78 కోట్ల బడ్జెట్ ప్రతిపాదన

కేతేపల్లి మండలంలో మొత్తం 11,171 ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం పనిచేసే కూలీలు 10,462 మంది ఉన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలనే లక్ష్యంతో ఈ ఆర్థిక సంవత్సరంలో 2.75 లక్షల పని దినాలను ఖరారు చేశారు. గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన గ్రామ సభల్లో 150 పనులను గుర్తించారు. వాటిని పూర్తి చేసేందుకు రూ.11.78 కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అంచనా వేశారు. దీనిలో లేబర్ బడ్జెట్ రూ.7.06 కోట్లు కాగా, మెటీరియల్ కాంపోనెంట్ రూ. 4.71 నిర్ణయించారు. ఆమోదం కోసం బడ్జెట్ ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపించారు. బడ్జెట్ ఆమోదం పొందితే కూలీలకు ఇక చేతినిండా పని దొరుకుతుంది.



కొర్లపహాడ్‌లో గ్రామసభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, కూలీలు (ఫైల్)



కేతేపల్లిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం

మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులతో శాశ్వత ప్రయోజనం కలగాలనే ఉద్దేశంతో ఈ ఏడాది వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రధానంగా కాలువల్లో కొత్తగా పూడిక తీత, కాలువల తవ్వకం, పశువుల పాకల నిర్మాణం, పొలాలకు వెళ్లేందుకు మట్టిరోడ్ల నిర్మాణం, సరిహద్దు కందకాలు తవ్వడం, భూ అభివృద్ధి పనులకు ప్రాధాన్య ఇచ్చారు. గ్రామాల్లో పరిస్థితులను బట్టి ఇంకా వివిధ రకాల పనులు చేపట్టే వీలుంది. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, మొక్కలకు నీళ్లు పోయడం, తదితర పనులను నిరంతరం కొనసాగిస్తున్నారు.

రైతులకు ప్రయోజనం కలుగుతుంది



గ్రామాల్లో వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత కూలి పనులు లేక ఖాళీగా ఉంటున్నాం. ప్రభుత్వం వేసవిలో ఉపాధిహామీ పనులు చేపట్టడం వల్ల మాలాంటి వాళ్లకు మేలు కలుగుతుంది. వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

– గద్దం చల్మారెడ్డి, కేతేపల్లి

ప్రతిపాదనలు పంపించాం



2023–24 ఆర్థిక సంవత్సరానికి సబంధించిన ఈజీఎస్ పని దినాల ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదించాం. శాశ్వత ప్రయోజనం కలిగే పనులను గ్రామ సభల్లో గుర్తించి ప్రతిపాదించాం. మూడేళ్ల నుంచి వస్తున్న కూలీల ఆధారంగా కొత్తగా 2.75 లక్షల పని దినాలకు ప్రతిపాదన రూపొందించాం.

– సురేందర్, ఏపీఓ, కేతేపల్లి

ప్రతి వీధిలో సీసీ రోడ్డు వేయిస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్డు వేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలు, ఉపాధి హామీ నిధులు రూ. 30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే ఉపాధిహామీ నిధుల నుంచి రూ.32 కోట్లు, ఎస్‌డీఎఫ్ నిధులు గ్రామానికి రూ.20 లక్షల మంజూరుచేయించి పనులు చేయిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి మరో రూ.20 లక్షలకు తగ్గకుండా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, ఎంపీటీసీ మందుల లక్ష్మమ్మబీరప్ప, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి దండు యాదయ్య, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణ, నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యం, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో..

మర్రిగూడ : మండలంలోని సరంపేట శ్రీస్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి రథోత్సంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మంచుకొండ శేఖర్, ముద్దం నరసింహగౌడ్, బేత వెంకటేష్, సిరిపంగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



మునుగోడు : కొరటికల్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

మునుగోడు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిరగండ్లపల్లి, సరంపేట, లెంకలపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన పగడాల ముత్తు చేపడుతున్న బ్రహ్మదేవుడి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, బచ్చు రామకృష్ణ, మునగాల వెంకటేశ్వర్‌రావు, వెంకటరమణరెడ్డి, సర్పంచ్‌లు ఐతపాక జంగయ్య, పాక నగేష్‌యాదవ్, వెంకటమ్మమధుకర్, అనసూయఅంజయ్య, ఎంపీటీసీలు విష్ణు, సరిత నగేష్, నర్సింహ, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

అణచివేతకు గురవుతున్న గౌడ కులస్తులు

నల్లగొండ టౌన్ : గౌడ సామాజిక వర్గానికి చెందిన వారిని అణచివేతకు గురిచేస్తున్నారని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ అన్నారు. గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం పట్టణంలోని గౌడ విద్యార్థి వసతి గృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తండు సైదులు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్తులు గతంలో రాజకీయంగా ఎన్నో పదవులు చేపట్టారని, ప్రస్తుతం గౌడ కులస్తులను చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. గౌడ కులస్తులు సామాజికవర్గ పరంగా ఐక్యంగా ఉంటూనే ఎస్సీ, ఎస్టీ, ఇతర బీసీ కులాలతోపాటు మైనార్టీలను కలుపుకుని రాజకీయంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో సుంకరి మల్లేష్ గౌడ్, జేరిపోతుల రాములుగౌడ్, కాకునూరి నారాయణగౌడ్, నర్సింగ్ మురళీధర్‌గౌడ్, జేరిపోతుల రాములుగౌడ్, సుంకరి భిక్షంగౌడ్, వెంకన్న గౌడ్, అయితగోని జనార్దన్‌గౌడ్, కార్తీక్‌గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేయాలి



దీక్ష చేస్తున్న బీఎస్పీ నాయకులు

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆదిమల్ల గోవర్ధన్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో వారు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు దాదాపు 15 సంవత్సరాల క్రితం ప్రారంభించినప్పటికీ నేటికి పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఈ దీక్షలో చెరుకుపల్లి శాంతికుమార్, రమేష్, మల్లేశం తదితరులు ఉన్నారు.

వట్టికోట ఆళ్వార్‌స్వామికి ఘన నివాళి

శాలిగౌరారం : గ్రంథాలయాల నిర్మాత వట్టికోట ఆళ్వార్‌స్వామి 62వ వర్ధంతిని మండలంలోని ఆయన స్వగ్రామం మాధారంకలాన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్వార్ స్వామి చిత్రపటానికి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వట్టికోట ఆళ్వార్‌స్వామి గొప్ప సాహితీవేత్త అని కొనియాడారు. తన సాహిత్యంతో ప్రజలను సామాజికంగా చైతన్యపరిచేందుకు ఆయన అహర్నిశలు శ్రమించారన్నారు. అందులో భాగంగానే గ్రంథాలయాలను నెలకొల్పి గ్రంథాలయాల నిర్మాతగా పేరుగాంచారన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల మంజుల, రైతుబంధు జిల్లా సమితి సభ్యుడు జేరిపోతుల చంద్రమౌళి, ఉప సర్పంచ్ మోదుగు అశోక్‌రెడ్డి, మామిడి సర్వయ్య, రమేష్, బొల్లం సైదులు, అనంతుల సత్యనారాయణ, గర్రె శ్రీనివాస్, నోముల యాదయ్య, బత్తుల పరమేష్, శంకర్; వెంకన్న, శివప్రసాద్, శ్రీశైలం, రాజశేఖర్, అశోక్, శ్రీనివాస్, షరీఫ్, లతీఫ్, రహీం, శ్రవణ్‌కుమార్, రాజు, ఖలీమ్ పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షంగౌడ్

మునుగోడు : గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ కోరారు. ఆదివారం మునుగోడులోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీలు, శక్తి కేంద్రాలు చేయాల్సిన పనులు నిరంతరాయంగా చేపట్టాలని సూచించారు. బీఆర్‌ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, బూడిద లింగయ్యయాదవ్, బొడిగే అశోక్ గౌడ్, ఊకొండి సర్పంచ్ నడిపల్లి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

చిట్యాల : వట్టిమర్తి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి రూ.ఇరవై లక్షలు మంజూరు చేయించడంపై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఏఎంసీ డైరెక్టర్ పర్నే నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెడి రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు నర్రా శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వట్టిమర్తి నుంచి వనిపాకల వరకు బీటీ రోడుకు రూ.కోటి పదహారు లక్షలు, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.అరవై లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేయించారని పేర్కొన్నారు.

23న జాతీయ స్థాయి సదస్సు

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న బీసీ, ఎంబీసీ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే ఎంబీసీ జాతీయ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఎంబీసీ సంఘాల జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని సంఘం భవనంలో నిర్వహించిన ఎంబీసీ జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో దేశవ్యాప్తంగా జరగాల్సిన కులగణనను 2024 సంవత్సరం వరకు వాయిదా వేసి బీసీలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించకుండా మొండిచేయి చూపిందని ఆరోపించారు. బీసీలకు, ఎంబీసీల సంక్షేమానికి బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, రజక సంఘాల జిల్లా అధ్యక్షుడు చిలుక రాజు చెన్నయ్య, ఆమంచి అంజయ్య, చింతల వెంకన్న, రేబెల్లి అంజయ్య, శంకర్ పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్రలో శోభ

నకిరేకల్ : వరంగల్ జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన పాదయాత్రలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్ము శోభ పాల్గొన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై షర్మిలతో చర్చించానని శోభ తెలిపారు.



షర్మిలతో కొమ్ము శోభ

కనులపండువగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామిఅమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మచ్చగిరి, కారంపుడి కృష్ణమాచార్యులు, వెంకన్నశర్మ, వెంకటేశ్వరశర్మ అర్చక బృందం వేద మంత్రాలతో కనులపండువగా కల్యాణం జరిపించారు. ముందుగా భక్తుల భజనలు, మంగళవాయిద్యాల మధ్య స్వామిఅమ్మవార్ల ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి కల్యాణ వేదిక వద్దకు ఉత్సవమూర్తులను తీసుకొచ్చారు. స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలను ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు తలంబ్రాల బియ్యం తీసుకొచ్చిన స్వామివారికి సమర్పించారు. కల్యాణంలో దాదాపు 400 మంది దంపతులు పాల్గొన్నారు. సీఐ శివరాంరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రామకృష్ణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. కల్యాణానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపలాయపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, డాక్టర్ భాస్కర్, మచ్చ ముత్యాలు, బత్తుల ఉషయ్య, ఉప సర్పంచ్ యాట సైదులు, నాయకులు దార యాదయ్య, మచ్చ కృష్ణయ్య పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : మంగళ సూత్రం చూపిస్తున్న అర్చకులు



నల్లగొండలో వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు ఆనంద్‌నగర్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాగణంలో ద్రావిడ పారాయణం, మహా నివేదన, విశ్వక్సేన పూజ, హోమం, బలిహరణం కార్యక్రమాలను ఆచార్య కారంపూడి రఘునందాచార్యులు, నవీనాచార్యులు, లక్ష్మణాచార్యులశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. చక్రతీర్థం, పవళింపు సేవతో ఆలయంలో కార్యక్రమాలను ముగించారు. ఆలయ చైర్మన్ మారం గోపాల్‌రెడ్డి, కార్యదర్శి యాద వాసుదేవ్, సభ్యులు మేరెడ్డి యాదగిరిరెడ్డి, తండు పిచ్చయ్యగౌడ్, సూర్యనారాయణ, దాచేపల్లి శ్రీను, యాద బాలచందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

నార్కట్‌పల్లి : మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు శైలేంద్రశర్మ అర్చక బృందంతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ బింగి కొండయ్య, ఎంపీటీసీ చింత దేవమ్మ, ఉప సర్పంచ్ చింత సుధాకర్, మాజీ సర్పంచ్‌లు కుశల్‌రెడ్డి, చింత ప్రమీల, వార్డు సభ్యులు తదితరుల పాల్గొన్నారు.



ఆలయం వద్ద భక్తుల సందడి

ట్రాక్టర్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

నకిరేకల్ : బైక్‌ను మట్టి ట్రాక్టర్ ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన నకిరేకల్‌లో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు.. నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు మహేష్ అనే యువకుడు తన బైక్‌పై నకిరేకల్ నుంచి స్వగ్రామానికి వెలుతుండగా మార్గమధ్యలో మట్టి లోడ్‌తో వెలుతున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. పరిస్థితి విషమంగా ఉండడంతో మహేష్‌ను నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు.

జెడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు



బండా నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండా నరేందర్‌రెడ్డికి గుత్తా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా జెడ్పీ చైర్మన్‌ను నల్లగొండ, నకిరేకల్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సంత్ రవిదాస్ మహారాజ్‌కు ఘన నివాళి



చిత్రపటానికి నివాళులర్పి స్తున్న నాయకులు

చిట్యాల : సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జయంతిని చిట్యాలలో ఆదివారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిదాస్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, చిట్యాల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్నగౌడ్, గంజి గోవర్ధన్, జిట్ట కృష్ణ, పాల రవివర్మ, పల్లపు బుద్ధుడు, కంభంపాటి సతీష్ పాల్గొన్నారు.

సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో..

సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిదాస్ చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు కానుకుర్తి వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘానికి చెందిన సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు మాస నరేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మాస శ్రీనివాస్, మాస భారతమ్మ, కానుకుర్తి ఎల్లమ్మ, బెదరకోట శంకరయ్య, మాస దుర్గమ్మ, మాస అండాలు, చంద్రగిరి దుర్గేష్, శివరాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామంలో సుమారుగా రూ.25 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, వైస్ ఎంపీపీ మర్ల అలివేలురాంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, వనమా వెంకటేశ్వర్లు, ముద్దసాని రమణారెడ్డి, తిరుగుడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి తిరిగి రావాలి

నల్లగొండ టూటౌన్ : వివిధ కారణాలతో గతంలో పార్టీని వీడిన నాయకులు తిరిగి బీజేపీలోకి రావాలని పార్టీ మీడియా జిల్లా కన్వీనర్ పాలకూరి రవి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్ : మండల కేంద్రంలోని చైతన్య ఉన్నత పాఠశాలలో చదివిన 1997–98 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అలనాటి స్మృతులను గుర్తు తెచ్చుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి విద్య బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొడిచేటి రాములు, లింగయ్య, కృష్ణయ్య, నర్సింహారెడ్డి, గోపాల్, అంజన్ కుమార్, జానీపాష పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామ పంచాయతీ పరిధి అర్దవారిగూడెంకు చెందిన 20 కుటుంబాలు ఆదివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో 3,4,9వ వార్డుల సభ్యులు చింత శివ, అర్ద నరేందర్‌రెడ్డి, నోముల పాపులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఎకుల కవిత విజయ్‌కుమార్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నవీన్‌రావు, సైదిరెడ్డి, నాయకులు మాద నగేష్, నోముల కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.